




ఆర్ఐ రాజేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆలూరు రాజకీయ
అనిశ్చితి...



- వైసిపిలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల మధ్య కుదరని సఖ్యత
- టిడిపి అభ్యర్థి తేలక కార్యకర్తల్లో అయోమయం

ఆలూరు నియోజకవర్గంలో ప్రధాన పార్టీల్లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతోంది. వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల మధ్య సఖ్యత కుదరకపోవడంతో కేడర్ ఇబ్బంది పడుతున్నట్లు సమాచారం. నియోజకవర్గంలో ఇప్పటికీ టిడిపి అభ్యర్థి తేలకపోవడంతో నాయకులు, కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రజాశక్తి - ఆలూరు

సాధారణ ఎన్నికలకు రాష్ట్రమంతా రాజకీయ పరిణామాలు జోరందుకుంటున్న తరుణంలో ఆలూరులో మాత్రం ప్రధాన పార్టీల్లో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. వైసిపి అధిష్టానం మాత్రం 'వై నాట్ 175' అంటూ గెలుపు అభ్యర్థుల ఎంపికలో భాగంగా మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు స్థాన చలనం చేస్తూ కర్నూలు ఎంపీగా బరిలోకి దింపింది. ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షిని ఎంపిక చేసింది. మంత్రి గుమ్మనూరు జయరామ్, చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి మధ్య విభేదాల కారణంగా నాలుగేళ్లుగా దూరంగా ఉంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇద్దరూ ఏకమవ్వకపోతే వైసిపి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఆలూరు నియోజకవర్గంలో సమన్వయకర్తగా నియమించిన విరుపాక్షి మర్యాద పూర్వకంగా మంత్రి జయరామ్ ఇంటికి వెళ్లగా ఆయన అందుబాటులో లేరు. ఎంపీ సీటుపై నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు నడచుకుంటానని ప్రకటించిన గుమ్మనూరు కొద్ది రోజులుగా అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన ఎంపీ టిక్కెట్‌పై అనాసక్తితో ఉండడంతో పాటు టిడిపిలో ఎమ్మెల్యే సీటు కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. నియోజకవర్గంలో వైసిపి పరిస్థితి ఇలా ఉన్నప్పటికీ అధిష్టానం ఇప్పటిదాకా దృష్టి సారించలేదు. ఎన్నికల షెడ్యూల్‌కు నెలరోజుల వ్యవధి ఉన్నప్పటికీ టిడిపి అభ్యర్థి ఎవరనేది తేల్చక పోవడంతో నాయకులు, కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. టిడిపి ఆలూరు టిక్కెట్ తనకే అని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ చెబుతున్నప్పటికీ మాజీ ఇన్‌ఛార్జీలు వైకుంఠం శివప్రసాద్, వైకుంఠం మల్లికార్జున చౌదరి, వీరభద్రగౌడ్ మాత్రం ఎవరికి వారే తనకే సీటు వస్తుందని చెప్పుకొంటున్నారు. ఈ తరుణంలో కార్యకర్తలు అయోమయంలో ఇబ్బందులకు గురవుతున్నారు. సీటు కేటాయించడంలో అధిష్టానం కాలయాపన చేస్తోందని పార్టీ సీనియర్ నాయకులు సి.నారాయణ రెడ్డి సహనం కోల్పోయి టిడిపికి రాజీనామా చేయడం తెలిసిందే. టిడిపి పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించవచ్చని కూడా చర్చ నడుస్తోంది. టిడిపి అభ్యర్థిని ప్రకటించకుండా షెడ్యూల్‌కు ముందు ప్రకటిస్తే టిక్కెట్ పొందిన అభ్యర్థి గ్రూపు తగాదాలో మరోసారి ఓటమి పాలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అధికార పార్టీ ఒక పక్క అభ్యర్థిని ప్రకటించినా జయరామ్ ఎంపీకి పోటీ చేయకపోవచ్చనే చర్చ కార్యకర్తల్లో నడుస్తోంది. జయరామ్, విరుపాక్షి మధ్య సయోధ్య కుదిరితేనే అధికార పార్టీకి పరిస్థితులు అనుకూలంగా ఉంటాయని కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఆలూరు నియోజకవర్గంలో రాజకీయ అనిశ్చితికి ఎప్పుడు తెరపడుతుందో వేచి చూడాల్సిందే.



జర్నలిస్టులపై దౌర్జన్యానికి పాల్పడిన
పోలీసులపై చర్యలు తీసుకోవాలి

- ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా నాయకులు చిన్న రామాంజనేయులు, చంద్రయ్య
- కల్లూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

జర్నలిస్టులపై దౌర్జన్యానికి పాల్పడిన పోలీసులపై చర్యలు ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎపిడబ్ల్యుజెఎఫ్ పాణ్యం నియోజకవర్గ కార్యదర్శి నీలం సత్యనారాయణ, కల్లూరు మండల కమిటీ కార్యదర్శి పరమేష్, ఉపాధ్యక్షులు నాగేంద్ర ఆధ్వర్యంలో కల్లూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్న రామాంజనేయులు, జిల్లా నాయకులు చంద్రయ్య, మల్లికార్జున, విజయ్ కుమార్‌లు మాట్లాడారు. విజయవాడ ధర్నా చౌక్‌లో ఆందోళన చేస్తున్న అంగన్వాడీ వర్కర్స్‌పై పోలీసులు దౌర్జన్యంగా విరుచుకుపడి అరెస్టు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా గత ఆదివారం అర్ధరాత్రి వార్తల కవరేజీకి వెళ్లిన విలేకరులు, ఫొటోగ్రాఫర్లపై విజయవాడ ఎస్పీ విశాల్ గున్ని నాయకత్వంలో పోలీసులు పెద్దఎత్తున దౌర్జన్యానికి పాల్పడడం దారుణమని విమర్శించారు. విజయవాడ చరిత్రలో విలేకరులపై ఇంత పెద్దఎత్తున పోలీసులు దౌర్జన్యానికి పాల్పడడం ఇటీవల కాలంలో ఇదే మొదటిసారి అని తెలిపారు. ఈ ఘనత ఎస్పీ విశాల్ గున్నికే దక్కిందన్నారు. ఫొటోగ్రాఫర్లను పోలీస్ వ్యాన్‌లు ఎక్కించి అరెస్టు చేసి తీసుకుపోబోయారని, ఫొటోగ్రాఫర్లు ప్రతిఘటించడంతో వారిని విడిచిపెట్టారని చెప్పారు. ప్రజాశక్తి ఫొటోగ్రాఫర్ రామును అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారన్నారు. ప్రజాశక్తి మరో ఫొటోగ్రాఫర్ రమణ పట్ల దౌర్జన్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. 'విధుల్లో భాగంగా ఫొటో తీస్తున్నాం. వార్తలు కవరేజీకి వచ్చామ'ని వారు చెప్పినా విశాల్ గున్ని వినిపించుకోలేదన్నారు. 'మీడియా అయితే ఏమిటి?' అంటూ ఎస్పీ విశాల్ గున్ని నిర్లక్ష్యంగా మాట్లాడం సరికాదన్నారు. కింది స్థాయి పోలీస్ అధికారులు మరింత రెచ్చిపోయి మీడియాపై దౌర్జన్యంగా వ్యవహరించారని తెలిపారు. ప్రస్తుతం మీడియా రంగంపై ఉక్కు పాదం మోపేలా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విధానం ఉందన్నారు. మీడియాపై దౌర్జన్యానికి పాల్పడిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే భవిష్యత్తులో ప్రభుత్వ విధానాలపై తీవ్రంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఆర్ఐ-1 రాజేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మి నారాయణ, జె.నాగరాజు, బ్రహ్మయ్య, దామోదర్, జేమ్స్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఆసరా కింద
రూ.142.36 కోట్లు జమ


- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత కింద జిల్లాలోని 25,705 పొదుపు సంఘాల్లోని 2,49,976 మంది మహిళలకు రూ.142.36 కోట్లు జమ చేసినట్లు కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత ఆర్థిక సహాయం మంజూరు చేసే ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని వీక్షించారు. కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎమ్మెల్సీ మధుసూదన్, ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, డిసిఎంఎస్ చైర్మన్ శిరోమణి మద్దయ్య, డిఆర్‌డిఎ పీడీ సలీం బాషా, మెప్మా పీడీ నాగ శివలీల, వైసిపి నగర అధ్యక్షులు సత్యనారాయణమ్మ హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ సృజన ప్రజాప్రతినిధులతో కలిసి 25,705 స్వయం సహాయక సంఘాలకు చెందిన రూ.142.36 కోట్ల మెగా చెక్కును అందజేశారు.

ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై శిక్షణ

కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులతో 'ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్'పై వర్చువల్ విధానం ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ జి.సృజన, డిఆర్ఓ మధుసూదనరావు, ఎల్‌డిఎం రామచంద్రరావు, డిస్టిక్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీధర్, జిల్లా ఆడిట్ అధికారి రమేష్, గనుల శాఖ అధికారి రాజశేఖర్, డిసిఒ రామాంజనేయులు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళీ హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ సృజన మాట్లాడారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ యాప్‌పై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల్లో నగదు, మద్యం తదితర వస్తువుల సీజర్ కీలకమైన అంశమని, ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని సూచించారు.



చెక్కును అందజేస్తున్న కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులు

ఫలించిన పోరాటం...

- అంగన్వాడీ సమ్మె విజయవంతం - సంబరాలు చేసుకున్న అంగన్వాడీలు


ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

గత 42 రోజుల అంగన్వాడీల పోరాటం ఫలించింది. అంగన్వాడీల సమ్మె విజయవంతం కావడంతో సమ్మె శిబిరంలో మంగళవారం ఆనంద ఉత్సవాలతో వెల్లి విరిశాయి. రాష్ట్ర ప్రభుత్వంతో సోమవారం అర్ధరాత్రి జరిగిన చర్చల్లో ఒప్పందాలు జరగడంతో సమ్మె విరమించినట్లు యూనియన్ ప్రకటించడంతో అంగన్వాడీలు సంబరాలు చేసుకున్నారు. ధర్నా చౌక్ దగ్గర కేక్ కట్ చేశారు. అలాగే ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఇప్పటివరకు వారికి అండగా ఉన్న నాయకులను శాలువాలతో కప్పి సన్మానించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి, సిపిఐ నాయకులు జగన్నాథం, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు, జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి.నిర్మల, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి భాస్కర్, సిఐటియు సీనియర్ నాయకులు రామాంజనేయులు, సిపిఎం నగర కార్యదర్శి రాముడు, ఎఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్, సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు నరసింహులు, సాయిబాబా, సిఐటియు ఓల్డ్ సిటీ కార్యదర్శి విజయ్, నాయకులు సుధాకరప్ప, మహ్మద్ రఫీ, ప్రభాకర్, రామకృష్ణ తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గౌస్‌దేశాయి మాట్లాడారు. 42 రోజులుగా అంగన్వాడీలు ఎంతో ఓపికతో, పట్టుదలతో ఉద్యమాన్ని కొనసాగించారని, వారికి అభినందనలు తెలిపారు. ఈ పోరాటం వల్లే రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక నిర్బంధాలను విధించిందని, వాటిని ఎదుర్కొని డిమాండ్లను అంగీకరించే విధంగా ఒత్తిడి తీసుకురావడం జరిగిందని తెలిపారు. టిఎన్‌టియుసి నాయకులు నరసింహులు, పాల్ రాజు, ఐఎఫ్‌టియు నాయకులు రమణ, వెంకట స్వామి, వెంకటేష్, ఈశ్వర్, సిఐటియు నాయకులు మహ్మద్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు బాలదుర్గమ్మ, రమాదేవి, సుమలత, మంజుల, రాధిక, చౌడేశ్వరి పాల్గొన్నారు.

అంగన్వాడీలకు అభినందనలు

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

కర్నూలు కార్పొరేషన్ : గత 42 రోజులుగా పోరాటం చేసి విజయం సాధించిన అంగన్వాడీలకు సిఐటియు జిల్లా కమిటీ అభినందనలు తెలియజేస్తోందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో అంగన్వాడీల డిమాండ్లను అంగీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో జులై నెల నుంచి అంగన్వాడీ ఉద్యోగులు ఆశించే విధంగానే జీతం పెంచుతున్నట్లు మినిట్స్‌లో రాసి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే రిటైర్మెంట్స్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ వర్కర్‌కు రూ.1.20 లక్షలు, ఆయాలకు రూ.60 వేలు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించినట్లు చెప్పారు. వర్కర్ కానీ, ఆయా కానీ మరణిస్తే వారి ఇంట్లో ఉద్యోగం ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించినట్లు తెలిపారు. దహన సంస్కార ఖర్చుల కింద రూ.20 వేలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు. ఇప్పటి నుంచి అంగన్వాడీలకు బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీల పని భారానికి కారణమైన యాప్స్‌ను రద్దు చేసి ఒకే యాప్ ఉండే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గతంలో అంగన్వాడీ ఉద్యోగులకు సంక్షేమ పథకాలు అమలయ్యేవి కాదని, ఇప్పుడు అమలు చేయడానికి ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించడం వల్ల అంగన్వాడీలు సమ్మెను విరమిస్తున్నట్లు వివరించారు. భవిష్యత్తులో అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ఇదే ఐక్యమత్యంతో కొనసాగాలని కోరారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి



సంబరాలు జరుపుకుంటున్న అంగన్వాడీలు



నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

'మైపర్'లో నేతాజీ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కర్నూల్ నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.రవికుమార్ రెడ్డి పూలమాల వేసి నివాళ్లులర్పించారు. స్వాతంత్రం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాసర్ల సురేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'పుల్లయ్య'లో ట్రాయ్ అవగాహన సదస్సు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

స్థానిక జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాలలోని ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, వినియోగదారులు, వివిధ టెలికాం సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఐటిఎస్ అధికారి వి.ఎస్ రాజు ప్రారంభోపన్యాసంలో ఫిర్యాదులు, పరిష్కారాలు వివరించారు. వ్యాట్, డిజిటల్ మోసాల పట్ల తెలిపారు. అనంతరం మరొక ఐటిఎస్ అధికారి మురళీకృష్ణ 5జి సేవలు, డిజిటల్ మోసాలలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రాంతీయ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు చెందిన సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి తిరుపాల్, అధ్యాపక బృందం, రీసెర్చ్ అధికారి ఏం.వెంకటాచలపతి తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ముఖ్య అతిథులు

అంగన్వాడీల పోరాటానికి ఫలితం దక్కింది : సిఐటియు

ప్రజాశక్తి - గూడూరు

సమస్యల పరిష్కారం కోసం 42 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల పోరాటాలకు నేడు ఫలితం దక్కిందని సిఐటియు డివిజన్ కార్యదర్శి జే.మోహన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి యూనియన్ నాయకులతో జరిగిన చర్చల్లో సానుకూలంగా స్పందించడంతో మంగళవారం గూడూరులో అంగన్వాడి కార్మికులు సమ్మె విరమించి డ్యూటీలో చేరారు. అనంతరం అంగన్వాడి కార్మికులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు అరుణ, ఇందుమతి, సిఐటియు డివిజన్ కార్యదర్శి జె.మోహన్‌లు మాట్లాడారు. సమ్మె విజయవంతం కావడంలో సహకరించిన ప్రజలకు, మీడియాకు, మద్దతిచ్చిన టిడిపి, జనసేన, కాంగ్రెస్ పార్టీల నాయకత్వానికి, ప్రజా సంఘాలకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్మికులు రత్నమ్మ, సుజాత, సునంద, మహేశ్వరి, రాజేశ్వరి, అనంతమ్మ, చాంద్ బి, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి : వెల్దుర్తిలో ఎమ్మార్వో, ఎండిఓ కార్యాలయం ఆవరణంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే లలితమ్మ, ప్రాజెక్ట్ కార్యదర్శి ఎస్ చాందినిః ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షలను వైసిపి మండల కన్వీనర్ బొమ్మన రవి రెడ్డి, జెడ్పిసి సుంకన్న , పట్టణ కన్వీనర్ వెంకట్ నాయుడులు నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఎఐటియుసి మండల అధ్యక్షుడు బి.మాధవస్వామి, అంగన్‌వాడీలు మాట్లాడుతూ సమ్మెకు మద్దతు తెలిపిన అన్ని కార్మిక సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. వరలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, సుకన్య, ఈదమ్మ, శిరీష, సుజాత, రేణుక, షమీనా తదితరులు పాల్గొన్నారు..



కేక్ తినిపించుకుంటూ అంగన్‌వాడీల సంబరాలు

రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

- పట్టణ పౌర సంక్షేమ సంఘం డిమాండ్

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలో రోడ్డు విస్తరణ పనులు తక్షణమే పూర్తి చేసి ప్రజలు, వాహనదారుల ఇబ్బందులు తొలగించాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం డిమాడ్ చేసింది. మంగళవారం నగరంలోని రాజ్ విహార్ బస్ స్టాప్‌లో రోడ్డు విస్తరణ పనులను పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి, సీనియర్ నాయకుడు ఏం.యాకోబ్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ, విద్యుత్ శాఖ సమన్వయ లోపం ప్రజలకు శాపంగా మారిందన్నారు. నగరంలోని ప్రధాన రోడ్ల అభివృద్ధి గురించి రోడ్లు భవనాల శాఖ చేతులెత్తేసిందని విమర్శించారు. రాజ్ విహార్ సమీపంలో రోడ్లు భవనాల శాఖకు చెందిన రోడ్డును నగరపాలక సంస్థ రూ.19 లక్షలతో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా అసంపూర్తిగానే నిలిచిపోయిందన్నారు. విద్యుత్ శాఖ వారికి రూ.2 లక్షలు చెల్లించి 2 నెలలు గడుస్తున్నా స్తంభాలు తొలగించలేదని, దాని కారణంగా రోడ్డు నిర్మాణం ఆలస్యం అవుతుందని నగర పాలక ఇంజనీర్లు చెబుతున్నారని తెలిపారు. అటు బస్టాండ్‌లో మరమ్మతులు, బస్టాండ్ పక్కన రోడ్డు విస్తరణ పనులతో ట్రాఫిక్ అంతరాయం కలిగి ప్రతిరోజు వేలాది మంది నరకం అనుభవిస్తున్నారని చెప్పారు. కర్నూలు నగరానికి ప్రధానమైన రోడ్డు విస్తరణ వల్ల ఇరుకైన రోడ్లలో జరగరానిది ఏదైనా జరిగితే ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు కార్యక్రమంలో ఎ.వెంకటేశ్వర్లు, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.



విస్తరణ పనులను పరిశీలిస్తున్న నాయకులు

సైనికుల్లా పని చేయాలి

- డిసిసి అధ్యక్షుడు కె.బాబురావు
- 52 మందితో డిసిసి నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఇక నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని డిసిసి అధ్యక్షుడు కె.బాబురావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గం నియామకం చేపట్టారు. 52 మందితో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. డిసిసి అధ్యక్షుడు కే బాబురావు పాటు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్ బాబు, మాజీ మంత్రి మారెప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, నగర అధ్యక్షుడు జాన్ విల్సన్ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం బాబురావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ క్రియాశీలకంగా వ్యవహరిస్తుందన్నారు. పదేళ్లపాటు పరిపాలించిన టిడిపి, ప్రస్తుత వైసిపి ప్రభుత్వాలు రాష్ట్రానికి ఏమి చేయలేదన్నారు. ప్రత్యేక హోదాను కూడా తీసుకురావడంలో రెండు పార్టీలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కమిటీలో ఎనిమిది మంది ఉపాధ్యక్షులు, 9 మంది ప్రధాన కార్యదర్శులు, 11 మంది కార్యదర్శులు, 23 మంది సహాయ కార్యదర్శులు, ఒకరు అధికార ప్రతినిధి మొత్తం 52 మంది నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బతుకన్న, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పోతుల శేఖర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ప్రమీల, సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలు వెంకట సుజాత, డిసిసి ఉపాధ్యక్షులు కే వెంకట్ రెడ్డి, రియాజుద్దీన్, పిఎంఆర్ ప్రసాద్, ఏవి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



డిసిసి అధ్యక్షులు బాబురావు, ఇతర నేతల చేతుల మీదుగా డిసిసి ప్రధాన కార్యదర్శిగా పోతుల శేఖర్‌కు అందజేస్తున్న నియామక పత్రం



సర్పంచి ఆకెపోగు జయన్నకు కేక్ తినిపిస్తున్న దృశ్యం

ప్రజల అభివృద్ధే టిడిపి లక్ష్యం : సర్పంచి

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

ప్రజల అభివృద్ధే టిడిపి లక్ష్యమని కర్నూలు మండలం బి తాండ్రపాడు సర్పంచ్ ఆకెపోగు జయన్న అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం కర్నూలు జిల్లా టిడిపి సీనియర్ నేత డి విష్ణువర్ధన్ రెడ్డి స్వగృహంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయన్న మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన సాగిస్తోందని, దానికి అడ్డుకట్ట వేయాలంటే టిడిపితోనే సాధ్యమవుతుందని అన్నారు. కోడుమూరు నియోజకవర్గ పరిధిలో నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ అధినాయకత్వంలో జిల్లా సీనియర్ నేత డి విష్ణువర్ధన్ రెడ్డి నేతృత్వంలో ప్రజాసంక్షేమానికి గత పదేళ్లుగా పాటుపడుతున్నా నన్నారు. రానున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో తనకు నియోజకవర్గ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే, నియోజకవర్గం అభివృద్ధికి మరింత విశ్వాసంతో సేవలందిస్తానని పేర్కొన్నారు.

29న పిసిసి అధ్యక్షురాలు షర్మిల రాక


ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : ఈ నెల 29న రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల కర్నూలు జిల్లా పర్యటనకు రానున్నారు. కర్నూల్ నగరంలో ఉమ్మడి జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆమె సమావేశం కానున్నారు. అనంతరం జిల్లా పర్యటన ముగించుకొని కడపకు మధ్యాహ్నం బయలుదేరి వెళ్తారు.

పొలంబడితో దిగుబడుల అంచనా : ఎఓ

ప్రజాశక్తి - సి.బెళగల్ : మండలంలో పొలం బడి చేయించుకోవడం వలన దిగుబడులను అంచనా వేయొచ్చని ఏఓ మల్లేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కొండాపురం, గుండ్రేవులలో రైతులు దర్గన్న, ఆనందం, శ్రీధర్ రెడ్డీ, నారాయణ రెడ్డి, గోవింద్ రెడ్డి, జయరాముడు, నరసింహ రెడ్డి, మధుసూదనరెడ్డి, వెంకట్రాముడుల వరి పొలాల్లో పొలంబడి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇప్పటికే 50 మంది రైతులు ఈ అవకాశం సద్వినియోగ పరచుకున్నారని, వారికి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



పొలంబడి ద్వారా వచ్చిన దిగుబడిని చూపుతున్న రైతులు



ప్యాడ్లు, పెన్నులు అందజేస్తున్న ఎమ్మెల్యే

విద్యతోనే అభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మంత్రాలయం

విద్యతోనే ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతారని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తుంగభద్ర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9, 10వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే ప్యాడ్లను, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరూ చదువుకోవాలనే ఉద్దేశంతో అమ్మ ఒడితో తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గించారని, డిజిటల్ విద్య కోసం ట్యాబ్‌లు పంపిణీ చేశారని తెలిపారు. విద్యార్థులు చక్కగా చదివి పాఠశాలకు, గ్రామానికి, జగనన్నకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. వైసిపి మండల ఇన్‌ఛార్జి మురళీ మోహన్ రెడ్డి, యువ నాయకులు దశరథ రెడ్డి, ఉమేష్ రెడ్డి పాల్గొన్నారు.

వాలంటీరు వ్యవస్థ దేశానికే ఆదర్శం


'గడపగడపకు'లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

కోసిగి : వాలంటీరు వ్యవస్థ దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే వై.బాల నాగిరెడ్డి తెలిపారు. మండలంలోని వల్లెపాడు గ్రామంలో ఎంపిడిఒ రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల ఇన్‌ఛార్జి పి.మురళీ మోహన్ రెడ్డి, తహశీల్దార్ రుద్రగౌడ్, ఎస్ఐ సతీష్ కుమార్, డాక్టర్ మనోజ్ కుమార్, ఎఇ నరసింహులు, ఎపిఒ జయరామ్, ఎంపిపి ఈరన్న, బెట్టనగౌడ్, ఐరనగల్లు శ్రీనివాసరెడ్డి, జగదీష్ స్వామి, షౌకత్ అలీ, బసిరెడ్డి, బుళ్లి నరసింహులు, మల్లికార్జున గౌడ్, దొడ్డి నర్సన్న, దుద్ది నాగేష్, నరసింహులు గౌడ్, కాల్వ లక్ష్మయ్య, సోఫీ, చింతకుంట ఈరన్న, ఐరనగల్లు రామాంజి, మాన్వి వెంకటేష్, ఉరుకుందప్ప, లంకారెడ్డి, నర్సయ్య, తిమ్మారెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మన్న, నరసింహులు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతం

- సిఐటియు ఆధ్వర్యంలో సంబరాలు - విధుల్లో చేరిన అంగన్వాడీలు

ప్రజాశక్తి-ఆలూరు

42 రోజుల సుదీర్ఘ పోరాట ఫలితంగా అంగన్వాడీల డిమాండ్లకు ప్రభుత్వం ఒప్పుకోవడంతో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మెను విరమిస్తున్నట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణ స్వామి, అంగన్వాడీ యూనియన్ నాయకులు భారతి, ప్రభావతి, పుష్పవతి, సుజాత, రాజేశ్వరి, రత్నమ్మ, బాలరంగమ్మ, జయశ్రీ తెలిపారు. మంగళవారం ఆలూరులోని సమ్మె విరమణ శిబిరంలో వారు మాట్లాడారు. 42 రోజుల సమ్మెలో భాగంగా వివిధ నిరసనలు, పోరాటాలతో పాటు ప్రభుత్వ అధికారులు, ప్రజల దృష్టికి తీసుకెళ్లిన సిఐటియు నాయకులు, పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియాకు, అంగన్వాడీ నాయకులకు, తోటి కార్మికులకు, మద్దతు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. సిపిఎం నాయకులు షాకీర్, కృష్ణ, వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ నాయకులు మైనా, గోవర్ధన్, ఆర్‌టిసి యూనియన్ నాయకులు దాదా పీరా, గ్రంథాలయ మాజీ ఛైర్మన్ రామ్మూర్తి పాల్గొన్నారు. **మంత్రాలయం** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని ప్రాజెక్టు కార్యాలయం వద్ద నుంచి రాఘవేంద్ర సర్కిల్‌లో మీదుగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. రాఘవేంద్రస్వామి విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి హెచ్.జయరాజు మాట్లాడారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల సాధనకు 42 రోజుల నుంచి అంగన్వాడీల సమ్మెకు సహకరించిన అందరికీ సిఐటియు తరపున కృతజ్ఞతలు తెలిపారు. సిఐటియు నాయకులు ప్రాణేష్, అంజి, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష, ఉపాధ్యక్షులు విశాలాక్షి, భీమేశ్వరి, లావణ్య, ఫాతిమా, ద్రాక్షాయని, సుజాత పాల్గొన్నారు. **ఆస్పరి** ప్రాజెక్టు అంగన్వాడీల విజయోత్సవ సభ సిఐటియు మండల కార్యదర్శి రామాంజినేయులు, సిపిఎం, సిపిఐ మండల కార్యదర్శులు హనుమంతు, విరుపాక్షి అధ్యక్షతన నిర్వహించారు. ఆస్పరి ప్రాజెక్టులో అంగన్వాడీ నాయకులు జ్యోతి, శ్రీదేవి అధ్యక్షతన బాణసంచా కాల్చి, కేక్ కట్ చేశారు. రైతు సంఘం, సిఐటియు, ఎఐటియుసి నాయకులు బాలకృష్ణ, రంగస్వామి, మధు రెడ్డి, కృష్ణమూర్తి, అంజనయ్య, అంగన్వాడీలు విశ్వకుమారి, దస్తగిరమ్మ, రాణి, బేగం, లత, ప్రమీల, ధనలక్ష్మి పాల్గొన్నారు. **కౌతాళం** మండలంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. దీక్ష శిబిరం నుంచి ర్యాలీగా బయల్దేరి మెయిన్ బజార్, బుద్ధప్ప అంగడి, ఆంజనేయ స్వామి గుడి, ఖాదర్ లింగయ్య దర్గా మీదుగా, అంబేద్కర్ సర్కిల్ చేరుకున్నారు. అక్కడ సభ నిర్వహించి, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రాజెక్టు ఉపాధ్యక్షులు విజయలక్ష్మి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య పాల్గొన్నారు. **కోసిగిలో** రైతుసంఘం మండల కార్యదర్శి వీరేష్ అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. అనంతరం బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. సిఐటియు కోసిగి మండల కార్యదర్శి రాముడు, అంగన్వాడీ యూనియన్ నాయకులు హెప్సిబారాణి, లూసమ్మ, వరలక్ష్మి, లక్ష్మి, సిపిఐ నాయకులు గోపాల్, ఓంకార స్వామి, ఎపిటిఎఫ్ జిల్లా నాయకులు రాజమౌళి, వ్యకాస నాయకులు నాగేంద్ర పాల్గొన్నారు.


ఆలూరులో సంబరాలు జరుపుకుంటున్న అంగన్వాడీలు


ఆస్పరిలో సంబరాలు జరుపుకుంటున్న అంగన్వాడీలు




కౌతాళంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

సరిహద్దు చెక్ పోస్టు వద్ద భద్రత కట్టుదిట్టం

- సిఐ నిరంజన్ రెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్


వాహనాలను తనిఖీలు చేస్తున్న సిఐ, ఎస్ఐ

రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు ఆదోని డీఎస్పీ శివ నారాయణ స్వామి పర్యవేక్షణలో సరిహద్దు చెక్‌పోస్టు పెద్దహరివాణం గ్రామం వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు తాలూకా సిఐ నిరంజన్ రెడ్డి, ఇస్వి ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం స్థానిక చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ చేపట్టి మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని ఆంధ్ర, కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. చెక్‌పోస్టు వద్ద పోలీసులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో నిరంతరం వాహనాలు తనిఖీ చేస్తారని తెలిపారు. డబ్బు, మద్యం అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.

విధులకు హాజరుకాని డాక్టర్‌పై విచారణ

- విచారణ నుంచి వెళ్లిపోయిన డాక్టర్

ప్రజాశక్తి-ఆలూరు


విచారణ చేపడుతున్న అధికారులు

ఆలూరు నియోజకవర్గంలోని మొలగవల్లి పిహెచ్‌సి సెంటర్‌లోని డాక్టర్ శాంతిపై విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు మంగళవారం డిప్యూటీ డిఎంహెచ్ఒ సత్యవతి, డాక్టర్ మురళీ ఆధ్వర్యంలో పిహెచ్‌సి సెంటర్‌లో విచారణ చేపట్టారు. పేరుకు మాత్రమే మొలగవల్లి పిహెచ్‌సి 24 గంటలు ఉంటుందని, ఆచరణలో పగలు మాత్రమే ఆస్పత్రి ఉంటుందని గ్రామస్తులు అధికారులకు తెలిపారు. గత కొన్నిరోజులుగా డాక్టర్ శాంతి విధులకు సక్రమంగా హాజరు కాకపోయిన రికార్డులో హాజరైనట్లు సంతకాలు చేసిందని, రోగులకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరగా విచారణ నుంచి డాక్టర్ శాంతి వెళ్లిపోయారు. డిఎంహెచ్ఒ సత్యవతి మాట్లాడుతూ... విచారణ నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

కౌలు రైతు మృతి

- పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబం

ప్రజాశక్తి - ఆదోని



పట్టణంలోని కల్లుబావి వీధి ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో నివసిస్తున్న కౌలు రైతు చిన్న నరసప్ప (39) ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతుని భార్య లక్ష్మి వివరాల మేరకు... నరసప్ప గత కొన్నేళ్లుగా కల్లుబావి పరిధిలో ఏడున్నర ఎకరాల భూమి కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారు. పత్తి, శనగ పంటల సాగు కోసం సుమారు రూ.3.5 లక్షలు పెట్టుబడి పెట్టారు. పంట చేతికందకపోవడంతో అప్పులు పెరిగి మనస్తాపానికి గురయ్యారు. ఎకరా భూమి రూ.8500 ప్రకారం కౌలు చెల్లించేవారు. పెట్టుబడులు, కౌలు మొత్తం పెరగడంతో సుమారు రూ.5.5 లక్షలు అప్పు మిగిలింది. అప్పు చెల్లించేందుకు బెంగళూరుకు వలస వెళ్లారు. అక్కడ బిల్డింగ్ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు కింద పడి అపస్మారక స్థితిలోకి చేరుకున్నారు. బెంగళూరు నుంచి ఇంటికి తీసుకురాగా మంగళవారం మృతి చెందారు. మృతునికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇంటి పెద్దదిక్కు మృతి చెందడంతో ఎలా బతికేది అంటూ కుటుంబ సభ్యులు రోధించారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి అండగా నిలవాలని కాలనీవాసులు కోరారు.

సమస్యలను సమావేశంలో చర్చించాలి

- ఎంపిపి శ్రీవిద్య

ప్రజాశక్తి - పెద్దకడబూరు

సర్వసభ్య సమావేశంలో సభ్యులు సమస్యలను చర్చించాలని ఎంపిపి శ్రీవిద్య తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపిపి హాలులో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు వారివారి ప్రగతి నివేదికలు నివేదించారు. పంచాయతీ నిధులతో చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా మండల ఎఇ మల్లయ్య నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సర్పంచులు నిలదీశారు. సభ్యులు కానివారిని సమావేశానికి ఎలా అనుమతిస్తారని హనుమాపురం ఎంపిటిసి నరవ శశి రేఖ ఎంపిడిఒను ప్రశ్నించారు. ఎంపిడిఒ ప్రభాకర్ సభ్యులు కానివారిని బయటకు పంపించారు. అనంతరం ఎంపిపి శ్రీవిద్య మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ్యులు తెలుసుకొని సమావేశం దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికారులు సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయాలని తెలిపారు. వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పురుషోత్తం రెడ్డి, జడ్‌పిటిసి రాజేశ్వరి, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బి.చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిపి శ్రీవిద్య

కర్ణాటక మద్యం స్వాధీనం

ఆదోనిరూరల్ : రైలులో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్న ట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మంగళవారం రైళ్ల తనిఖీ చేస్తుండగా సంచులతో వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించామని పోలీసులు తెలిపారు. వారి సంచుల్లో ఆరు బాక్సుల్లో 559 కర్ణాటక టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

రోడ్డు భద్రత చర్యలు చేపట్టాలి

- మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు
- సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

ప్రజాశక్తి - ఆదోని

జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డివిజన్ స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడారు. గత మాసంలో జరిగిన రోడ్ సేఫ్టీ సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాల్లో భాగంగా పట్టణంలో పంజారాపోలు గోశాల సమీపంలో ఉన్న రోడ్డు మలుపు, నెట్టేకల్ క్రాస్ రోడ్ దగ్గర తీసుకోవాల్సిన జాగ్రత్తలు, స్పీడ్ బ్రేకర్లు, రోడ్డుపై రంగుల సూచనల గురించి ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న వాటిని కూడా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారి భద్రత కోసం అధికారులు కృషి చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని తెలిపారు. ఓవర్ లోడ్, ఓవర్ స్పీడ్ వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్కూల్ ఆటోలో ఎక్కువ సంఖ్యలో ప్రయాణిస్తుంటే వాటిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాన్ని బ్లాక్ స్పాట్‌గా గుర్తించి అక్కడ నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్ సేఫ్టీకి సంబంధించిన నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించి ప్రమాదాలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆదోని డీఎస్పీ శివ నారాయణ స్వామి, ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామయ్య, ఆర్‌టిఒ నాగేంద్ర, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శిశిర దీప్తి, సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఎంపిడిఒ గీతావాణి, ఆర్‌టిసి డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, పంచాయతీ రాజ్ ఇఇ వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అధికారులు

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. 351/2023
ఇన్
ఓ.ఎస్. 20/2023
శాకం రామక్రిష్ణారెడ్డి .... పిటీషనరు/వాది
వర్సెస్
అంబటి లక్ష్మి మరియు ఒకరు
.... రెస్పాండెంట్లు/ప్రతివాదులు
టు,
ఆర్1. అంబటి లక్ష్మి, భర్త: లేట్ దయానందరెడ్డి గృహిణి, డోర్ నెం: 79-64, క్రిష్ణానగర్
ఆర్2. పెద్దిరెడ్డి అరుణ, భర్త: వినయ్ భూషన్‌రెడ్డి గృహిణి, డోర్ నెం: 79-65, క్రిష్ణానగర్
ఇద్దరి నివాసం: కర్నూలు టౌన్, కర్నూలు జిల్లా.
పై నెంబరు దావాను పిటీషనరు/వాది మీ పైన స్పెసిఫిక్ ఫెర్ఫార్మెన్స్ నిమిత్తం దావా దాఖలు చేసి ఈ దావా నందు మధ్యంతర ఉత్వర్వులు కోరుచూ పై నెంబరు ఐ.ఎ.ను దాఖలు చేసి ఉన్నారు. ఈ ఐ.ఎ. నందు మీకు కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనకుండా కాలాయాపన చేసియున్నారు. కావున మీకు పేపరు ప్రకటన ద్వారా ఐ.ఎ. నోటీసులు జారీ చేయమిన ఆర్డర్ వేసియున్నారు. కావున వాయిదా తేదీ: 08-02-2024 వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా లేదా వకీలు ద్వారా హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.
// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 08-02-2024
ఎస్.వి.చలపతిరావు,
అడ్వకేట్, మార్కాపురం.

రోడ్డుకిరువైపులా ముళ్లచెట్ల తొలగింపు

ప్రజాశక్తి - కోసిగి

కోసిగి 3వ వార్డు ఎస్సీ కాలనీ నుంచి ఆదోని రోడ్డు దాదాపు రెండు కిలోమీటర్ల వరకు రోడ్డుకిరువైపులా ఉన్న ముళ్ల చెట్లను జెసిబి సహాయంతో తొలగించినట్లు మేజర్ పంచాయతీ సర్పంచి ఎస్.అయ్యమ్మ, ఇన్‌ఛార్జి ఇఒ చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడారు. రోడ్డుకు ఇరువైపులా గుంపులుగా పెరిగిన ముళ్ల చెట్లను ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు, వైసిపి మండల ఇన్‌ఛార్జి మురళీమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తొలగించామని తెలిపారు. అనంతరం 9వ వార్డులో డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారం, మురుగును మినీ జెసిబితో తీయించారు. వైసిపి యువ నాయకులు ఎస్.రాజేష్ పాల్గొన్నారు.

చెక్ పోస్టులో డీఎస్పీ తనిఖీలు

ప్రజాశక్తి - హాలహర్వి

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు చెక్ పోస్టుల్లో పోలీసు అధికారులు, సిబ్బంది తనిఖీలు చేపడుతున్నారు. మంగళవారం ఆలూరు తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలోని జిల్లా సరిహద్దు, క్షేత్ర గుడి చెక్ పోస్టును డీఎస్పీ శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మద్యం, డబ్బు తరలించే వాహనాలను గుర్తించే విధంగా ప్రతి వాహనాన్నీ తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అక్రమ రవాణా జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్ఐ నాగేంద్ర ఉన్నారు.

సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ప్రతిఒక్కరూ సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఎంపిడిఒ గీతావాణి తెలిపారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పంచాయతీ కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటం మరువరానిదని పేర్కొన్నారు. దేశ యువత నేతాజీని స్ఫూర్తిగా తీసుకొని సామాజిక సేవకు ముందుకు రావాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు విజయలక్ష్మి, చంద్రశేఖర్, నాగరాజ్, కృష్ణ, సూపరింటెండెంట్ శేఖర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు వీరభద్రప్ప, అభి, సిబ్బంది యువరాజ్ పాల్గొన్నారు.

28న పత్తికొండలో బాబు బహిరంగ సభ


- టిడిపి ఇన్‌ఛార్జి తిక్కారెడ్డి - టిడిపి ఆధ్వర్యంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - మంత్రాలయం

ఈనెల 28న టిడిపి ఆధ్వర్యంలో పత్తికొండలో లక్ష మందితో నిర్వహించే చంద్రబాబు నాయుడు బహిరంగ సభను జయప్రదం చేయాలని టిడిపి ఇన్‌ఛార్జి పాలకుర్తి తిక్కారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక పంకజా ప్యారడైజ్‌లో టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడారు. ఈనెల 28న జరిగే బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి సుమారు 15 వేల మందితో తరలి వెళ్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో వైసిపి పాలనలో ప్రజలు విసిగిపోయారని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో టిడిపి బలంగా ఉందని, రానున్న ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి గెలుపు ఖాయమని తెలిపారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి చావిడి వెంకటేష్, మండల నాయకులు అశోక్ రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, మీడియా ఇన్‌ఛార్జి విజయరామిరెడ్డి, ఎంపిటిసి నక్కి వెంకటేష్, హండే హనుమంతు, బీసీ సెల్ జనరల్ సెక్రటరీ వట్టెప్ప గారి నరసింహ, వనికె నాగరాజు, మేకల నరసింహ, గనేకంటి రఘు, కలుదేవకుంట భీమయ్య, తిక్కయ్య, ఏబు, శివ, చిదానంద పాల్గొన్నారు. **కౌతాళంలో** లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి మంత్రాలయం ఇన్‌ఛార్జి పాలకుర్తి తిక్కారెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లోకేష్ పాదయాత్ర చేపట్టి యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ఉద్యోగ, ఉపాధి సమస్యలు తెలుసుకుంటూ, రైతులు, మహిళలు, ప్రజల సమస్యలు తెలుసుకొన్నారని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాదయాత్రలో తెలుసుకున్న ప్రతి సమస్యనూ పరిష్కరించడానికి కృషి చేస్తారని చెప్పారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు, నియోజకవర్గ మైనార్టీ నాయకులు టిప్పు సుల్తాన్, నీలకంఠ రెడ్డి, వెంకటరెడ్డి, రమేష్ గౌడ్, డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ రాజానంద్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజాబాబు, కావలి ఈరప్ప పాల్గొన్నారు. **ఆదోనిలో** మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జి మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టిడిపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడారు. యువ నాయకునిగా, ప్రజలకు, సోదరునిలా, టిడిపి కార్యకర్తలకు అండగా నిలుస్తున్న తీరు స్ఫూర్తిదాయకమన్నారు. లోకేష్ భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించి ప్రజా సేవకు అంకితం కావాలని ఆకాంక్షించారు. నాయకులు జెబి.రంగన్న, బుద్ధారెడ్డి, ఉమ్మి సలీం, రామస్వామి, బసాపురం వెంకటేష్, బసవ, ఇంతియాజ్ రెడ్డి, కాశీ, ప్రతాప్ రెడ్డి, మదిరే వీరేష్, అయ్యన్న, వీరేష్ ఉన్నారు. అలాగే ఆదోనిలో టిడిపి మాజీ ఇన్‌ఛారీ గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మాజీ ఎంపిపి మురళీ, టిడిపి సీనియర్ నాయకులు సాధిక్ వలీ, బీసీ సెల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి వడ్డేమాన్ గోపాల్, అల్తాఫ్ హుస్సేన్, జిలాని, సిరాజ్, సద్దాం, షరీఫ్, అహ్మద్, రాఘవరెడ్డి, బాబురావు, నాగేంద్ర ఉన్నారు. **దేవనకొండ** పట్టణంలోని టిడిపి మండల కార్యాలయంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను టిడిపి కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి లోకేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లోకేష్ యువతకు ఒక ఆశాకిరణమని తెలిపారు. టిడిపి నాయకులు బడిగింజల రంగన్న, ఉచ్చీరప్ప, మాజీ ఎంపిటిసిలు రామారావు నాయుడు, వీరేష్, వెంకటేష్, మల్లికార్జున గౌడ్, మలకన్న, నాగరాజు గౌడ్, మల్లయ్య, డీలర్ బండ్లయ్య, మస్తాన్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పెద్దయ్య, తెలుగు యువత నాయకులు రాజసాహెబ్, బాల రంగడు, రాజశేఖర్ గౌడ్, రవి పాల్గొన్నారు. **మంత్రాలయం** మండలం మాధవరంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు, కీర్తిశేషులు రామిరెడ్డి కుమారులు ఎన్.రాఘవేంద్ర రెడ్డి, రఘునాథ్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డిలు వారి స్వగృహంలో టిడిపి కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొంటూ సంబరాలు జరుపుకున్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుందని, చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మంత్రాలయంలోని శాంతిధామ వృద్ధాశ్రమంలో సుమారు 50 మంది వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. టిడిపి యువ నాయకులు ఎన్.రాకేష్ రెడ్డి, ఎంపిటిసి ఈరన్న, భీమారెడ్డి, కౌలుట్ల, కేశయ్య, రామయ్య, ప్రసాద్, వరదరాజులు, మధు, నరసింహులు, మాలపల్లి లక్ష్మన్న, రచ్చుమర్రి శివ, వీరేష్, శ్రీనివాసులు, హుస్సేని, నగేష్, మల్లేష్, సింగరాజుపల్లి ఈరన్న, వగరూరు వీరారెడ్డి, చిలకలడోన రామకృష్ణ, కల్లుకుంట రాముడు, తండా మునిస్వామి, పరమాన్‌దొడ్డి కేశవ, ఈరన్న, చౌలహల్లి రామాంజి, సుంకేశ్వరి లక్ష్మన్న, చౌలహల్లి అంజి, తిమ్మాపురం తిమ్మప్ప, రాఘవేంద్ర, స్వామి దాసు, ప్రభుదాసు పాల్గొన్నారు. **కోసిగిలో** టిడిపి ఇన్‌ఛార్జి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో మండల కన్వీనర్ జ్ఞానేశ్ అధ్యక్షతన లోకేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కోసిగి శ్రీఎల్లమ్మ అవ్వ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల నాయకులు వక్రాని వెంకటేష్, నాడిగేని అయ్యన్న, భరద్వాజ శెట్టి, మహదేవా, వీరారెడ్డి పాల్గొన్నారు. **ఆలూరు** పట్టణంలో టిడిపి మాజీ ఇన్‌ఛార్జి వైకుంఠం శివప్రసాద్, జ్యోతి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, బస్టాండ్‌లో కేక్ కట్ చేశారు. వైకుంఠం మల్లికార్జున చౌదరి ఆధ్వర్యంలో స్థానిక మారెమ్మ గుడి దగ్గర కేకు కట్ చేశారు. టిడిపి మాజీ ఇన్‌ఛార్జి వీరభద్ర గౌడ్ కార్యాలయంలో టిడిపి యువ నేత గిరి, మల్లేష్ గౌడ్ కేక్ కట్ చేశారు. టిడిపి కార్యాలయంలో కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. టిడిపి నాయకులు, మాజీ జడ్‌పిటిసి దేవేంద్రప్ప, నారాయణ, భాస్కర్, చంద్ర శేఖర్, దేవేంద్ర, నరసప్ప, రామాంజినేయులు, రాము పాల్గొన్నారు. **హాలహర్విలో** టిడిపి ఇన్‌ఛార్జి కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కేక్ చేశారు. టిడిపి నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, మారుతి, హనుమంతు రెడ్డి, నాగరాజు, కిషోర్ పాల్గొన్నారు.


మంత్రాలయంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి


కౌతాళంలో కేక్ కట్ చేస్తున్న తిక్కారెడ్డి



ఆదోనిలో భారీ కేక్ కట్ చేస్తున్న మీనాక్షి నాయుడు


ఆదోనిలో కేక్ కట్ చేస్తున్న గుడిసె ఆది కృష్ణమ్మ


దేవనకొండలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


మంత్రాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


కోసిగిలో కేక్ కట్ చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి


ఆలూరులో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న శివ ప్రసాద్, జ్యోతి





శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాస్

మహిళా సాధికారతకు కృషి

- వైఎస్ఆర్ ఆసరా 4వ విడత నిధుల విడుదల - జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి
- నంద్యాల జిల్లాకు రూ.167.41 కోట్ల జమ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలోని వైఎస్ఆర్ ఆసరా 4వ విడత పథకం కింద స్వయం సహాయక సంఘాల లబ్ధిదారులకు రూ.167.41 కోట్లు జమ చేశామని, మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఉమ్మడి జిల్లాపరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ ఆసరా నాలుగవ విడత నగదు జమ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా స్వయం సహాయక పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మల ఖాతాల్లో రూ.6,394.83 కోట్ల ఆర్థిక సాయాన్ని మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారుడు హాబీబుల్లా, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఏపీఎస్పిడిసిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, రాష్ట్ర బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, పొదుపు సంఘాల మహిళా సభ్యులు తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా కింద జిల్లాలోని డిఆర్డిఎ, మెప్మా పరిధిలోని 26,012 స్వయం సహాయక సంఘాలకు రూ.167.41 కోట్లు జమ చేశామన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 3046 స్వయం సహాయక పొదుపు సంఘాలకు రూ.20.90 కోట్లు, బనగానపల్లిలో 4289 స్వయం సహాయక పొదుపు సంఘాలకు రూ.28.33 కోట్లు, డోన్‌లో 3031 స్వయం సహాయక పొదుపు సంఘాలకు రూ.17.82 కోట్లు, నందికొట్కూర్‌లో 4077 స్వయం సహాయక పొదుపు సంఘాలకు రూ.27.31 కోట్లు, నంద్యాలలో 2001 స్వయం సహాయక పొదుపు సంఘాలకు రూ.13.95 కోట్లు, పాణ్యంలో1347 స్వయం సహాయక పొదుపు సంఘాలకు రూ.64.01 కోట్లు, శ్రీశైలంలో 3226 స్వయం సహాయక పొదుపు సంఘాలకు రూ.21.46 కోట్ల రూపాయలు మొత్తం 21,017 సంఘాలకు చెందిన 2,09,707 మంది మహిళా లబ్ధిదారుల ఖాతాల్లో రూ.136.61 కోట్లు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. మెప్మా పరిధిలో ఆళ్లగడ్డ పట్టణంలో 718 స్వయం సహాయక పొదుపు సంఘాలకు రూ.5.00 కోట్లు, ఆత్మకూరుపట్టణంలో 346 స్వయం సహాయక పొదుపు సంఘాలకు రూ.1.75 కోట్లు, డోన్ పట్టణంలో 778 పొదుపు సంఘాలకు రూ.4.58 కోట్లు, నందికొట్కూరు పట్టణంలో 710 స్వయం సహాయక పొదుపు సంఘాలకు రూ.4.40 కోట్లు, నంద్యాల పట్టణంలో 2454 స్వయం సహాయక పొదుపు సంఘాలకు రూ.15.46 కోట్లు మొత్తం 5006 సంఘాలకు చెందిన 43,490 మంది లబ్ధిదారులఖాతాల్లో రూ.31.22 కోట్ల రూపాయలు నేరుగా జమ చేశామని జడ్పి చైర్మన్ తెలిపారు.. అనంతరం ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారుడు, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్, ఏపీఎస్ డిసిఎల్ డైరెక్టర్, రాష్ట్ర బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్, డిఆర్డిఎ పిడి తదితరుల చేతుల మీదుగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చెక్కును అందజేశారు.


వైయస్సార్ ఆసరా కింద లబ్ధిదారులకు చెక్కు పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్మన్ జిల్లా కలెక్టర్ తదితరులు

ఎన్నికల నిర్వహణ సమర్థతపై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ

జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎన్నికల నిర్వహణ సమర్థతపై మాస్టర్ ట్రైనర్లు సంపూర్ణ శిక్షణ పొంది ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులకు శిక్షణ నివ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సామూన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో పోలింగ్ ప్రక్రియ వివి ఈవీఎంల పనితీరు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఐటి సంబంధిత అంశాలపై జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్ల శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఎన్నికల నిర్వహణ సమర్థతపై పూర్తిస్థాయి శిక్షణ పొంది అసెంబ్లీ నియోజకవర్గ, మండల స్థాయిల్లోని ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులకు శిక్షణ నివ్వాలని మాస్టర్ ట్రైనర్లను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం 2023వ సంవత్సరంలో జారీచేసిన హ్యాండ్ బుక్స్ క్షుణ్ణంగా చదవ డంతో పాటు శిక్షణా తరగతుల్లో పిపిటి ద్వారా సూచించిన అంశాలను ఆకళింపు చేసుకొని ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా నివృత్తి చేసుకో వాలని కలెక్టర్ సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ మెటీరి యల్ తీసుకొని పోలింగ్ కేంద్రాలకు వెళ్లి పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించి తిరిగి రిసెప్షన్ సెంటర్లో అప్పగించేంతవరకు ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చేందుకు సిద్ధం కావాలన్నారు.

జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక, వల్నరబిలిటీ మ్యాపింగ్, పోలింగ్ పార్టీ, పోల్ డే ఏర్పాటు, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించిన నోటిఫైడ్ వ్యయ పర్యవేక్షణ, ఎస్‌విఇఇపి, పోస్టల్ బ్యాలెట్, ఈటీపిబిఎస్ లెక్కింపు అప్లికేషన్లు, ఈవిఎం - వివి పాట్ లెక్కింపు, ఫలితాల ప్రకటనతో సహా వివిధ ఐటి అప్లికేషన్లు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోల్ డే ఏర్పాట్లపై నంద్యాల ఆర్డీఓ శ్రీనివాసులు, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణపై ఆత్మకూరులో ఆర్డీఓ ఎం. దాసు, ఎన్నికల ప్రవర్తనా నియ మావళిపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కామేశ్వరరావు, ఐటీ సంబంధిత అంశాలపై డోన్ ఆర్డిఓ వెంకటరెడ్డి తదితరులు మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ ఈ శిక్షణ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ అధికారులు అన్ని కమిటీల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రైతు సంఘం జిల్లా నాయకులు

నేటి పాలనవిధానాలపై పోరాడేందుకు.. మరో నేతాజీ కావాలి

- ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

దేశంలో నేడు అప్రజాసామ్యబద్ధంగా, మతాల మధ్య చిచ్చులను రేపుతూ పాలన కొనసాగిస్తున్న విధానాలపై పోరాడేందుకు మరో నేతాజీ కావాలని పలువురు వక్తలు సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఉద్ఘాటించారు. జిల్లా వ్యాప్తంగా నేతాజీ చిత్రపటాలకు నివాళ్లు అర్పించారు.


సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ హేమంత్ రెడ్డి


ఆళ్లగడ్డ: నేతాజీ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న టీచర్లు తదితరులు

ప్రజాశక్తి - నంద్యాల

స్థానిక శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి, కళాశాల డైరెక్టర్ జీ. హేమంత్ రెడ్డి హాజరయ్యారు. కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి మాట్లాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య పోరాట పటిమను వివరించారు. ఆళ్లగడ్డ: భారత స్వాతంత్ర సమరయోధుల్లో జయంతి తప్ప వర్ధంతి లేని గొప్ప నాయకుడు ఒక్క నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అప్సస్ నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమిర్ బాష అన్నారు. ఆళ్లగడ్డ టౌన్ లోని ప్రజ్ఞ హైస్కూల్లో చైర్ పర్సన్ హేమలత రెడ్డి ఆధ్వర్యంలో హెచ్ ఎమ్ బాష, ప్రైమరీ ఇన్చార్జి ఈశ్వర్, అధ్యాపకులు కృష్ణయ్య, మాధవి, భావన,రాఘవ, పిఈటి రాజు, విద్యార్థులు కలిసి నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. **బనగానపల్లె :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ స్వర్ణలతాదేవి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సుభాష్ చంద్ర బోస్ దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసి భారతీయుల హృదయాలలో శాశ్వత స్థానాన్ని పొందారన్నారు. చరిత్ర అధ్యాపకులు డాక్టర్ కె బడే సాహెబ్ మాట్లాడుతూ నేటి యువతకు ఆదర్శం సుభాష్ చంద్ర బోస్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె విజయ కుమారి, డాక్టర్ టి సూర్యనారాయణ రెడ్డి, డాక్టర్ కే.వి, కోటేశ్వర రావు, డాక్టర్ కే రామకృష్ణ, డివి రవి కుమార్, ఎం. రామన్న, వరలక్ష్మి, డాక్టర్ నాగరాజ రెడ్డి, విద్యార్థులు పాల్గున్నారు. **చాగలమర్రి :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హెచ్‌ఎం కోటయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడ్డు రవీంద్రారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మహబూబ్ బాషా, సహదేవ రెడ్డి ,పిడి దాదా పీర్, చంద్రమోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



చాగలమర్రి : సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న హెచ్‌ఎం కోటయ్య

కౌలు రైతులను ఆదుకోవాలి

- ఎపి రైతు, కౌలు రైతు సంఘం, సిఐటియు నేతలు - కౌలు రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఆత్మకూరు

కౌలు రైతులందరికీ సిసిఆర్‌సి కార్డులు అందజేసి ఆదుకోవాలని ఎపి రైతు, కౌలు రైతు సంఘం, సిఐటియు నాయుకలు ప్రభుత్వాన్ని డిమాడ్ చేశారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని ధనుంజయ మీటింగ్ హాల్‌లో ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ క్యాలెండర్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుధాకర్ ఆధ్వర్యంలో ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎ.రాజశేఖర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌలు రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటూ, భూ యజమానులకు ముందుగానే గుత్త చెల్లించి, ఎరువులు పురుగు మందులు కూలీలకు అప్పులు చేసి, తీరా పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలకు నష్టం వాటిల్లితే ప్రభుత్వం ఇచ్చే అరకొర నష్టపరిహారం కూడా భూ యజమానుల బ్యాంకు అకౌంట్‌లోకే ఈ ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. 2011లో కాంగ్రెస్ ప్రభుత్వంలోని నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నాడు రైతు సంఘాలు, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేస్తే భూ యజమాని సంతకం లేకుండా నేరుగా వాస్తవ సాగుదారునికే కౌలు కార్డులు ఇచ్చి గ్రామసభలు, విఆర్ఒల ద్వారా కౌలు రైతులందరికీ విరివిరిగా కార్డులు, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇచ్చేవారన్నారు.

2019లో సిఎం జగన్మో హన్ రెడ్డి వచ్చాక కౌలు రైతులకు భూ యజమా నితో అగ్రిమెంట్ ఉంటేనే సిసిఆర్సి కార్డులు ఇస్తా మని ఒక చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. ఈ చట్టం ప్రకారం భూ యజమానులు అగ్రిమెంటుకు అంగీకరించక, కౌలు రైతులకు కార్డులు అందక, వ్యవసాయ పెట్టుబడులకు పంట రుణాలు అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో కౌలు రైతు సంఘ పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.మార్కు, జిల్లా నాయకులు డి.సోమన్న, ఏలియా, నరసింహులు, పుస్తెల ఆశీర్వాదం, పి శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ నాయక్, జిల్లా నాయకులు ఎన్ సాములు, సిఐటియు నాయకులు ఏ.రణధీర్, సురేంద్ర, పట్టణ అధ్యక్షులు రజాక్, నాగేశ్వరరావు, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ సి.వెంకటేశ్వర్లు, పండ్ల తోటల సంఘం నాయకులు మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.


ముగింపు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

'గడపగడపకు' గొప్ప అనుభూతినిచ్చింది : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తన రాజకీయ జీవితంలో ఒక గొప్ప అద్భుతమైన అనుభూతినిచ్చిందని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి తెలిపారు. మంగళవారం నంద్యాల పట్టణం 18వ వార్డులో స్థానిక కౌన్సిలర్ దేశం సులోచన, ఇంచార్జి దేశం సుధాకర్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. 221 రోజుల పాటు ఎండనకా, వాననకా, చలినిసైతం లెక్కచేయక ప్రజల్లో ఉంటూ, వారితో మమేకమై సమస్యలను తెలుసుకొంటూ వాటిని అక్కడికక్కడే పరిష్కరిస్తూ స్థానిక పరిస్థితులను అవగాహచేసుకుంటూ క్షేత్రస్థాయిలో, ప్రత్యక్షంగా తెలుసుకోవడం ఎంతో గొప్ప అవకాశం అని అన్నారు. నంద్యాల నియోజవర్గంలో 14కోట్ల 40లక్షల రూపాయలను అభివృద్ధి పనులకు కేటాయించామన్నారు. భవిషత్తులో మరింత రెట్టించిన ఉత్సాహంతో నంద్యాల నియోజకవర్గాన్ని, నంద్యాల జిల్లాను రాష్ట్రంలో దిబెస్టా నిలిచేందుకు కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, గోవింద్ రెడ్డి, మోహన్ రెడ్డి ,రవికుమార్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నాగేశ్వరరావు, శేఖర్, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, రాష్ట్ర ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, నంద్యాల పట్టణ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, వైసీపీ కౌన్సిలర్స్ కష్ణమోహన్, మురళి,కాలం బాషా, వైసిపి నాయకులు అమృతరాజ్ ,లక్ష్మీనారాయణ సాయిరాం రెడ్డి, జయప్రకాష్ కారు రవికుమార్, శంకర్ నాయక్, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి దేవస్థానానికి విరాళం

ప్రజాశక్తి - బనగానపల్లె


మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానానికి భక్తులు రూ 50 వేలు విరాళం ఇచ్చినట్లు ఆలయ ఈవో రామానుజన్ తెలిపారు. మంగళవారం చౌడేశ్వరి దేవస్థానం అభివృద్ధికి నంద్యాల మండలం మూలసాగరం గ్రామానికి చెందిన మేడం పెద్ద వెంగళ రెడ్డి విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు.


దేవస్థానానికి విరాళం ఇస్తున్న భక్తులు

ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు

నంద్యాల జిల్లా వ్యాప్తంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. కేక్‌లు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.


ఫిరోజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న టిడిపి శ్రేణులు


కేకును కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి దంపతులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను మంగళవారం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న నారా లోకేష్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. **ఆళ్లగడ్డ:** పట్టణంలోని భూమా అఖిలప్రియ స్వగృహంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అఖిలప్రియ కేక్ కట్ చేసి ఫోన్ ద్వారా నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిలర్ హుస్సేన్ బాష, శేఖర్ రెడ్డి, భాస్కర్, రామాచారి తదితరులు ఉన్నారు. **ఆత్మకూరు :** ఆత్మకూరు పట్టనంలోని టిడిపి కార్యాలయం వద్ద నాయకులు గోవింద్ రెడ్డి, వేణుగోపాల్, శివ ప్రసాద్ రెడ్డి తదితరులు కేకు కట్ చేసి వేడుకలను నిర్వహించారు. టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరత్నం ఆధ్వర్యంలో మండలంలోని కరివేన వద్ద ఉన్న వృద్ధాశ్రమంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. **ప్యాపిలి :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు అంకిరెడ్డి, రాంమోహన్ యాదవ్, సుంకయ్య, సుదర్శన్‌లు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చల్లా వీరా, నాగేంద్ర, అభి, రజని, ఎస్‌కె.వలి, బ్యాంకు శీను, బాల్ రెడ్డి, అనుదీప్, అక్బర్, వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మీ రంగారెడ్డి, సుంకన్న, ఆర్సి మద్దిలేటి, రాజు తదితరులు పాల్గొన్నారు.


ఆళ్లగడ్డ: అఖిలప్రియకు కేకు తినిపిస్తున్న కౌన్సిలర్


ఆత్మకూరు : టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జయసూర్య ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ నియోజకవర్గం అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. లాయర్ జాకీర్ హుస్సేన్, కళాకర్, కలిలుల్లా బేగ్, బొల్లెద్దుల రాజన్న, గోపాల్, రగడ, బీసీ సెల్ అధ్యక్షులు పాణ్యం వేణుగోపాల్ పార్లమెంట్ కార్యదర్శి కడియం సంపత్ కుమార్ యాదవ్, మైనారిటీ సెల్ నాయకులు ముజీబూర్ రెహమాన్, ఇంతియాజ్, ఎస్సీ సెల్ నాయకులు మాణిక్య రాజు, శ్రీనివాసులు, రాజేష్ పాల్గొన్నారు. మిగతా 6వ పేజీలో...


పాంప్లెట్లు విడుదల చేస్తున్న బీసీ సంఘం నాయకులు

బిసిలను ఉన్నత స్థితికి తెచ్చింది టిడిపినే

- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి

ప్రజాశక్తి - సంజామల

బిసిలను ఉన్నత స్థితికి తెచ్చిన పార్టీ టిడిపి అని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం సంజామల గ్రామంలో మండల స్థాయిలో బీసీ జయహో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గతంలో వెనుకబడిన కులాలన్నిటికీ ఉన్నత స్థితిని కల్పించిన పార్టీ అంటే తెలుగుదేశం పార్టీ అన్నారు. వచ్చే ఎన్నికలలో బీసీలు అంతా కలిసి తెలియజేయడం పార్టీకి ఓటు వేసి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. బీసీ కార్పొరేషన్లను మూత వేసి నాయకుడు అంటే జగన్మోహన్ రెడ్డి అని నాగేశ్వరావు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ, వడ్డెర నాయకులు, వాల్మీకులు, రజక సంఘం తదితర కుల సంఘాల నేతలు, నాయకులు రామకృష్ణ మహానంది మల్లికార్జున్రెడ్డి పాల్గొన్నారు.

24 నుంచి నియోజకవర్గాల పర్యటనలు

- డిసిసి అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్..

రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి త్వరలో నంద్యాల పర్యటన సందర్భంగా వై ఎస్ షర్మిల పర్యటన విజయవంతాన్ని కాంక్షిస్తూ జిల్లాలోని నియోజకవర్గాల్లో ఈనెల 24 నుండి 26 వ తేదీ వరకు విస్తృత పర్యటనలు చేపట్టినట్లు డిసిసి అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ త్వరలో నంద్యాల జిల్లాలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల పర్యటన ఉంటుందని తెలిపారు. ఆమె పర్యటన విజయవంతం కోసం ఏఐసీసీ పార్లమెంట్ అబ్జర్వర్ బండి జక్కరాయ్య ఆధ్వర్యంలో నంద్యాల పార్లమెంట్ పరిధిలో గల అన్ని నియోజకవర్గాల సుడిగాలి పర్యటనలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈనెల 24న శ్రీశైలం నియోజకవర్గం , నందికొట్కూరు నియోజకవర్గం, 25న డోన్, బనగానపల్లె, ఆళ్లగడ్డ నియోజకవర్గాలు, 26వ తేదీన నంద్యాల నియోజకవర్గంతోపాటు పాణ్యం నియోజకవర్గంలలో పర్యటిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పర్యటనలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



అంగన్వాడీల సమ్మె విరమణ

ప్రజాశక్తి - బనగానపల్లె : అంగన్వాడీలు సమ్మెను విరమించి సిడిపిఓ ఉమామహేశ్వరమ్మకు పట్టణంలోని ఐసిడిఎస్ ఆఫీసులో జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి రోజా రమణి మాట్లాడుతూ సమ్మెలో భాగంగా గత 43 రోజులుగా అంగన్వాడీలు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపిన ప్రజాసంఘాలు, మీడియాకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎల్లయ్య, డివిజన్ కార్యదర్శి దేవి సుబ్బయ్య, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ సభ్యులు సరస్వతి, వెంకటలక్ష్మి, రమాదేవి, వరలక్ష్మి ,మల్లేశ్వరి, రేణుక ,ప్రభావతి, శ్రీదేవి, సుజాత, దైనమ్మ, చంద్రకళ ,రామేశ్వరి సుకన్య, లక్ష్మీదేవి, శశికళ , తదితరులు పాల్గొన్నారు.


సి డి పి ఓ ఉమామహేశ్వరమ్మకు జాయినింగ్ రిపోర్ట్ ఇస్తున్న అంగన్వాడీలు

సమ్మెకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు

శ్రీశైలం ప్రాజెక్ట్ : అంగన్వాడీలకు సిపిఎం, సిఐటియు ఎప్పుడు అండగా ఉంటుందని సిపిఎం, సిఐటియు నాయకులు చిన్న మారెన్న, దర్శనం నాగరాజు పేర్కొన్నారు. సుండిపెంటలో అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన ప్రజాసంఘాలు, మీడియా, టిడిపి నాయకులకు అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శి కాశమ్మ, రమణమ్మ ధన్యవాదాలు తెలిపారు.


మాట్లాడుతున్న సిపిఎం, సిఐటియు నాయకులు



విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేస్తున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

-వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసిపి ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్ద పెట్టవేసిందని వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలే మారిపోయాయని తెలిపారు. నాడు నేడు ద్వారా పాఠశాలలను ఆధునికరించి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మౌలిక సదుపాయాలు కల్పించారని అన్నారు. రూ. 15 వేల చేసే ట్యాబ్‌లు కూడా ఉచితంగా అందజేసి బైజూస్ ద్వారా రూ. 30 వేల విలువచేసే సబ్జెక్టు కంటెంట్ కూడా అందిస్తున్నారని తెలిపారు.. విద్యార్థులు ప్రభుత్వ అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని బాగా చదివి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గౌరీ శంకర్, పీఈటీ శ్రీనివాసులు, పుల్లారెడ్డి, జగదీష్ రెడ్డి పాల్గొన్నారు.

టిడిపిని వీడి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - నందికొట్కూరు

మండలంలోని జంగంపాడు గ్రామంలో శాతనకోట సర్పంచి జనార్దన్ గౌడ్ ఆధ్వర్యంలో టిడిపి వీడి 15 కుటుంబాలు షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సమక్షంలో వైసిపిలో మంగళవారం చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన వైసిపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. చంద్రబాబు దొంగ హామీలతో బాబు ప్రజల్లోకి వస్తున్నారని, టిడిపి పని అయిపోయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో 175 స్థానాలు గెలిచి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో జంగంపాడు రాజు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



వైసిపిలోకి చేరిన టిడిపి నేతలు

సెక్యూరిటీ గార్డ్స్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి - నంద్యాల



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్నటువంటి సెక్యూరిటీ గార్డ్స్‌పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వి. బాల వెంకట్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నాడు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి వి. బాల వెంకట్ మాట్లాడుతూ మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో నంద్యాల జిల్లా ఆసుపత్రి ఆవరణంలో బండి ఆత్మకూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన కొంతమంది మద్యం సేవించి ఆసుపత్రిలోకి పేషెంట్లు పరామర్శించడానికి వచ్చిన వారికి అక్కడ ఉన్న సెక్యూరిటీ గార్డు సాయన్న బైక్‌లను పార్కింగ్‌లో పెట్టండి అని చెప్పడంతో వాళ్లు విచక్షణ రహితంగా దాడి చేయడం దారుణం అన్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ సిఐటియు నాయకులు చెన్నయ్య, లక్ష్మి, కోటి, వినోద్, నరేష్, సుమలత, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు. **ఆత్మకూరు :** నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్స్‌పై దాడి చేసి హత్యాయత్నానికి ప్రయత్నించిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ బండి ఆత్మకూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన దాదాపు 30 మంది గూండాలు తాగి జిల్లా ఆసుపత్రిలో పేషెంట్లను పరామర్శించడానికి వచ్చారని, అయితే అక్కడ గేటు దగ్గర డ్యూటీ చేస్తున్న సెక్యూరిటీ గార్డు సాయి బండ్లను పార్కింగ్‌లో పెట్టాలని చెప్పడంతో విచక్షణ రహితంగా దాడి చేశారని, అడ్డుకోబోయిన సెక్యూరిటీ గార్డ్స్ క్రిష్టఫర్, కోటి, పెద్దన్న, మహిళా సెక్యూరిటీ గార్డ్స్‌పైనా విచక్షణంగా దాడి చేశారన్నారు. నలుగురు సెక్యూరిటీ గార్డులు గాయాలతో హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారని చెప్పారు. వారిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు.



క్రీడా కిట్లు పంపిణీ చేసిన ఎంపీపీ

క్రీడా కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - మహానంది

మండలం తిమ్మాపురంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని చేతుల మీదుగా ఆడుదాం ఆంధ్ర కిట్లను పంపిణీ చేశారు. మండల స్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు క్రికెట్, టెన్నిస్, వాలీబాల్, ఖోఖో, గేమ్స్‌కు సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని మాట్లాడుతూ యువకుల్లో దాగివున్న క్రీడ ప్రతిభను వెలికి తీసేందుకే, రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పేరుతో ప్రతిష్టాత్మకంగా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతకు క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో శివ నాగజ్యోతి, ఎపివో మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో ఎంపిడిఒ తదితరులు

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - పాములపాడు

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గోపికృష్ణ కోరారు. మంగళవారం మండలంలోని జూటూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వైద్య అధికారిని నాగలక్ష్మి దేవి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సర్పంచి నాయిని సావిత్రమ్మ, ఈఓఆర్డి శ్రీనివాసులు నాయుడు, నాయకులు ఉపేంద్ర, జనార్ధన్ పాల్గొన్నారు.

నంద్యాల సెబీ స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా బి. విశ్వనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల సెబీ స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా విశ్వనాథ్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలో భాగంగా ఆయన కడప జిల్లాలో సెబీ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తూ నంద్యాల సెబీ స్టేషన్‌కు ఇన్స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. బి . విశ్వనాథ్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ జి వెంకట రాముడుని జిల్లా పోలీస్ కార్యాలయం నందు కలిశారు.

ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు



పాములపాడులో..

5వ పేజీ తరువాయి.. పాములపాడు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను తెలుగుయువత అధ్యక్షుడు మధు కృష్ణ ఆధ్వర్యంలో పాములపాడులో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఉస్మాన్ బాషా, వెంకటేష్, శివ, మద్దిలేటి, ప్రదీప్, రాజు, గోపాల్, శీను, కార్యకర్తలు పాల్గొన్నారు. **పగిద్యాల :** మండలంలోని నెహ్రూ నగర్ గ్రామంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రవి చౌదరి, హేమ సుందర్ రాజు, అభినేని శివకుమార్, పాలమ్రి నాగరాజు, మింగి వెంకట స్వామి గౌడ్, హనుమప్ప, గంగన్న, చాకలి గోవిందు, నరసింహులు, రంగస్వామి, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ రవి, గోవిందు, నారాయణ, పెద్ద మద్దిలేటి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** పట్టణంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కటింగ్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, రాష్ట్ర ముస్లిం నాయకులు జాకిర్ల బేగ్, బుగ్గనపల్లి రమేష్, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి మేకల నాగరాజు, నియోజకవర్గ గౌరవ సలహాదారులు తిరుమలేష్ చౌదరి, నియోజకవర్గం వాణిజ్య కమిటీ ఉపాధ్యక్షుడు జావాజీ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రూబిన్, కౌన్సిలర్స్ రామ్ గోపాల్, రామ్మూర్తి, నంద్యాల మధు, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు టైలర్ రాముడు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గూటం శివ, కుమ్మరి శ్రీనివాసులు, జగదీష్, నాగరాజు, కానాల అంజి, మంచినీళ్ల సుమంత్ తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణం లోని టీడీపీ కార్యాలయంలో టిడిపి జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరాలు కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ యువగళంతో టీడీపీ శ్రేణులను చైతన్యపరిచి, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వారికి భరోసా ఇస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న యువనేత నారాలోకేష్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ భావి రథసా రథిగా ఇంకా ఎన్నో అత్యున్నత పదవులు, నిండు నూరేళ్లు ఏపీ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని బీసీ జనార్ధన్ రెడ్డి దంపతులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, టిడిపి బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దరాజుపాలెం భూషన్న, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మౌళేశ్వర రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, టిడిపి మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాయలసీమ సలాం, నాయకులు లాయర్ నాగేంద్ర రెడ్డి, అల్తాఫ్ హుస్సేన్ జోలాపురం తిరుమలయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు, బీసీ అభిమానులు, పాల్గొన్నారు.



బేతంచెర్ల : కేక్ కట్ చేస్తున్న టిడిపి శ్రేణులు



ప్యాపిలిలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న టిడిపి నాయకులు



కేక్ కట్ చేస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి



నందికొట్కూరులో..



పగిద్యాల : కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

రబీ సీజన్ ఉల్లి పంటకోత ప్రయోగం

ప్రజాశక్తి-డోన్



మాట్లాడుతున్న అధికారులు

డోన్ మండలంలో మంగళవారం ఉద్యానశాఖ అధికారి జి.కళ్యాణి ఆధ్వర్యంలో రజీ సీజన్ ఉల్లి పంటకోత ప్రయోగం చేశారు. డోన్ మండలం కామగాని గుంట్ల గ్రామం రబీసీజన్ ఉల్లి పంటలో పంటకోత ప్రయోగం 2 రైతు ఇ .సురేష్ రైతు పొలంలో నిర్వహించాం. ఈ పంట కోత ప్రయోగంలో 2/2 మీటర్ల విస్తీర్ణంలో 9 కిలోల 455 గ్రాముల దిగుబడి వచ్చినది. ఆవులదొడ్డి గ్రామంలో రబీసీజన్ ఉల్లి పంటలో పంటకోత ప్రయోగం 1 రైతు కె.బసవరాజు పొలంలో నిర్వహించాం. ఈ పంట కోత ప్రయోగంలో 2/2 మీటర్ల విస్తీర్ణంలో 9 కిలోల 045 గ్రాముల దిగుబడి వచ్చింది. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి జి. కళ్యాణి, ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ మండల్ కోఆర్డినేటర్ అబ్దుల్లా , రైతు భరోసా కేంద్ర సిబ్బంది హుసేనయ్య పాల్గొన్నారు.

బస్టాండ్‌లో పాత పద్ధతిలో బస్సులను నిలపాలి

ప్రజాశక్తి - బనగానపల్లె



ఆర్టీసీ డిఎం కు వినతిపత్రం ఇస్తున్న ప్రయాణికులు

బనగానపల్లె ఆర్టీసీ బస్టాండ్‌లో పాత పద్ధతిలో బస్సులను నిలపాలని ప్రయాణికులు డిఎం రవి కిషోర్‌కు ప్రయాణికులు వినతి పత్రం ఇచ్చారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డిఎం రవి కిషోర్‌కు ప్రయాణికులు లాయర్ ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ లో బస్సులను కొత్త పద్ధతిలో నిలబెట్టడం వల్ల ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వృద్ధులు, వికలాంగులు బస్సులు ఎక్కడానికి దిగడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పాత పద్ధతిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ట్రాఫిక్ డిప్యూటీ సూపర్నెంట్ వెంకటన్న ప్రయాణికులు జోలాపురం తిరుపాల్, పాతపాడు రామసుబ్బారెడ్డి, యనకండ్ల బొబ్బల రాజశేఖర్ రెడ్డి, టీచర్ రమేష్, టీచర్ రామసుబ్బారెడ్డి, నందవరం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా కుటుంబానికి భరోసా : కౌన్సిలర్

ప్రజాశక్తి-డోన్



సిద్ధమ్మకి నగదును అందిస్తున్న వార్డు కౌన్సిలర్

చనిపోయిన కుటుంబానికి వైయస్సార్ బీమా భరోసానిస్తుందని 30వ వార్డు కౌన్సిలర్ ఆర్ట్.రమణ అన్నారు. మంగళవారం డోన్ పట్టణంలోని పిపిఆర్ నగర్ సచివాలయం పరిధిలో సహజ మరణం పొందిన దూదేకుల లాల్ బాషా భార్య దూదేకుల సిద్ధమ్మ కి ప్రభుత్వం తరపున వైయస్సార్ బీమా కింద తక్షణ సహాయం 10,000 రూపాయలను 30 వ వార్డు కౌన్సిలర్ ఆర్ట్ రమణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆర్ట్.రమణ మాట్లా డుతూ ప్రస్తుతం వైఎస్ఆర్ బీమా కింద పదివేల రూపాయలు అందజేయడం జరిగిందని,మిగతా 90 వేల రూపాయలు త్వరలో నామిని అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు.వైయస్సార్ బీమా అందించినందుకు 30వ వార్డు కౌన్సిలర్ ఆర్ట్.రమణకు దూదేకుల సిద్ధమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

'మద్యం సేవించి వాహనాలు నడపరాదు'

ప్రజాశక్తి-డోన్



వాహన డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న డోన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్

మద్యం సేవించి వాహనాలు నడపరాదని డోన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టి.క్రాంతి కుమార్ అన్నారు. మంగళవారం జాతీయ రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా డోన్ 44 వ జాతీయ రహదారి పై,గూడ్స్ వెహికల్స్,అటో, టూ వీలర్ వాహన చోదకులకు మద్యం సేవించి వాహనం నడపడం వలన కలుగు ప్రమాదములు గురించి వివరించారు. మద్యం సేవించి వాహనము నడిపిన వారికి మోటారు వాహనములు చట్టం సెక్షన్ 185 ప్రకారము 6 నెలల జైలు శిక్ష విధించబడునని తెలిపారు.

రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

- జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

వ్యవసాయ సిబ్బంది రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని బత్తులూరు, కోట కందుకూరు రైతు భరోసా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రబీ పంట కాలానికి సంబంధించి ఈ పంట నమోదు ఈ కెవైసి ప్రక్రియను పరిశీలించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరైన ఈ పంట నమోదు చేయించు కోని వారు ఈ నెలాకరులోపు చేయించుకోవాలన్నారు. ప్రతి పంటను ఈ క్రాప్ చేయాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో ఏడి ఏ రామ్మో హన్ రెడ్డి, ఏవో కిషోర్ కుమార్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు

పంట నమోదు తప్పనిసరి

చాగలమర్రి : రైతులు తాము సాగు చేసిన పంటలకు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు తెలిపారు. మంగళవారం ఆయన మండలంలోని ముత్యాల పాడు, శెట్టివీడు, పెద్దబోధనం రైతు భరోసా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రబీ పంట కాలానికి సంబంధించి ఈ పంట నమోదు, ఈ కెవైసి ప్రక్రియను పరిశీలిం వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంకా రైతులు ఎవరైన ఈ పంట నమోదు చేయించుకోని వారు ఈ నెలాకరులోపు చేయించుకోవాలన్నారు. జొన్న కొనుగోలు, పంటల బీమా ఇతర ప్రతి పథకానికి ఈ పంట నమోదు ప్రక్రియ అవసరమని తెలిపారు. మద్దతు ధరతో జొన్న కొనుగోలుకు సంబంధించి రైతులు రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి రామ్మోహన్ రెడ్డి,ఏఓ రంగనేతాజి, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై తనిఖీలు

- బ్లాక్ స్పాట్‌ల గుర్తించిన రవాణా శాఖ పోలీస్ శాఖ అధికారులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్



జాతీయ రహదారిపై తనిఖీలు

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా నంద్యాల జిల్లాలో నేషనల్ హైవే 40 రోడ్డుపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను రవాణా శాఖ, పోలీసు శాఖ, నేషనల్ హైవే అధికారులు సంయుక్తంగా ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మంగళవారం అయ్యలూరు మిట్ట నుంచి సుగాలిమిట్టవరకు ఉన్న బ్లాక్ స్పాట్‌లను గుర్తించారు. ఇందులో అయ్యలూరు మెట్ట జంక్షన్, చాబోలు క్రాస్, వెంకటేశ్వరపురం శాంతిరాం మెడికల్ కాలేజ్, డోంగు రాస్తా, పిన్నాపురం క్రాసులను అత్యధిక ప్రమాదాలు జరిగే ప్రాంతాలుగా గుర్తించినట్లు జిల్లా రవాణా అధికారి శివారెడ్డి తెలిపారు. ఈ ప్రదేశాలలో ప్రమాదాలు జరగకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని రవాణా పోలీసు అధికారులు నేషనల్ హైవే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎం వి ఐ శ్రీకాంత్ ,నంద్యాల డిఎస్పి మహేశ్వర్ రెడ్డి ,ట్రాఫిక్ సిఐ ఇస్మాయిల్, నేషనల్ హైవే అధికారులు సుధాకర్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 14న వసంత పంచమి వేడుకలు

- తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్

ప్రజాశక్తి - కొత్తపల్లి



మాట్లాడుతున్న తహశీల్దార్

కొలనుభారతి క్షేత్రంలో ఫిబ్రవరి 14వ తేదీ వసంత పంచమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. మండలంలోని అన్నిశాఖల అధికారుల సహకారంతో ఈ వేడుకలను విజయవంతం చేద్దామన్నారు. మంగళవారం మండలంలోని శివపురం గ్రామ శివారులో వెలసిన కొలనుభారతి క్షేత్రంలో ఇఒ మోహన్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఏకైక క్షేత్రం కొలనుభారతి క్షేత్రంలో ప్రతి ఏటా జరిగే వసంత పంచమి వేడుకలకు అధికారుల సహకారంతో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. వచ్చిన భక్తులు, సందర్శకులు వాటర్ ప్యాకెట్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా డస్టుబిన్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎవరు ఎక్కడా చెట్లు నరకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అగ్నిమాపక భద్రత కోసం ఆక్సిజన్ సిలిండర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆర్‌టిసి వారు భక్తుల సౌకర్యార్థం 4 బస్సులను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. నీటి సమస్య లేకుండా పైపులైన్ల మరమ్మతులు, రోడ్డు వెంట దుమ్ము, దూలి రాకుండా నీటిని చల్లడం, పారిశుధ్యం, శానిటేషన్, వైద్యులతో మెడికల్ క్యాంపులు తదితర వసతులన్నీ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి అధికారి వసంతపంచమి వేడుకలకు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మేరి, ఆర్‌ఐ జహంగీర్ బాష, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ త్రిలింగేశ్వర రెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి భీముడు నాయక్, గోకవరం పిహెచ్సీ వైద్యుడు విజయేంద్ర, అటవీశాఖాధికారి స్వరూప్, లైన్ ఇన్‌స్పెక్టర్ ఎం.రాజు, ఏపీఎస్ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ బికె.నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తారు రోడ్డును నిర్మించండి : బిఎస్‌పి

ప్రజాశక్తి - మిడుతూరు

మండలంలోని జలకనూరు–గని గ్రామాల మధ్య తారు రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని బహుజన సమాజ్ వాది పార్టీ నందికొట్కూర్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి లింగాల స్వాములు అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని జలకనూరు, గని గ్రామాల మీదుగా నందికొట్కూరు నుండి మంచాలకట్ట గని, బ్రాహ్మణపల్లె, శకునాల గ్రామాలకు వందలు, వేల సంఖ్యలో టూ వీలర్స్, టిప్పర్లు తిరుగుతుంటాయని, అయితే రోడ్డు మోకాళ్ళ లోతు గుంతలు పడి ప్రయా ణికులకు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. ఇప్పటికైనా తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

రబీ పంటలను నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - ప్యాపిలి

రబీలో పంటలు సాగు చేసిన రైతులు ఈకేవైసీని ఆర్‌బికే సెంటర్లలో నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి రాజేష్ తెలిపారు. మంగళవారం మండలంలోని మెట్టుపల్లె రైతు భరోసా కేంద్రంను ఆయన సందర్శించి రైతుల ఈ కేవైసీ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులందరు రబీపంటను నమోదు చేసుకుని, తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన సహాయకుడు హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం మండల తహసిల్దార్ రవీంద్ర ప్రసాద్ఆదేశాల మేరకు ఓటు వినియోగంపై డెమో ద్వారా బూతులెవల్ అధికారులు ప్రజలకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెళ్లినప్పుడు ఈవీఎంలపై సరైన అవగాహన లేకపోవడం వలన అధిక శాతం ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, దీంతో ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాలలోని పోలింగ్ కేంద్రాల పరిధిలో కోటకొండ, చెంచుగూడెం, కే. కొత్తూరు, శ్రీరంగాపురం, టీ. కొట్టాల, డి. కొట్టాల గ్రామాల పరిధిలో డెమో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించామని విఆర్ఓలు నాగ నరసింహ, గురుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో బూతులెవల్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భూమా బ్రహ్మానంద రెడ్డి

శిల్పా వెంచర్‌లో బాలిక హత్యపై ఎమ్మెల్యే స్పందించాలి

- మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

శిల్పా వెంచర్‌లో మృతి చెందిన 14 సంవత్సరాల బాలిక సంఘటనపై జిల్లా పోలీసు యంత్రాంగం మౌనం వీడి స్పందించాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాలుగు ఏళ్ల నుండి నంద్యాలలో నేరాలు పెరిగి పోతున్నాయని, ఎంతోమంది హత్యలకు గురౌతున్నారని, అయిన బాధితులకు న్యాయం జరగడం లేదని భూమా బ్రహ్మానందరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 19వ తేదీన శిల్పా వెంచర్లో మైనర్ బాలిక అనుమానస్పదంగా మృతి చెందిందని అమ్మాయి మృతిపైన ఇప్పటి వరకు పోలీసుల వైపు నుండి కాని, శిల్పా కుటుంబం నుండి కాని ఎలాంటి స్పందనలేదన్నారు. అత్యాచారం జరిపి హత్య చేసినట్టు పత్రికల్లో ప్రచారం జరుగుతుందని ఈ సంఘటన పైన పోలీస్ డిపార్ట్మెంట్ ఎందుకు స్పందించడం లేదని ఎవరిని రక్షించడానికి ప్రయత్నిస్తున్నారని ప్రశ్నించారు. ఈ సంఘటన పై ఎమ్మెల్యే శిల్పా రవి కూడా స్పందించి భాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ప్రమీల అనే బాలికపైన అత్యాచారం జరిపి హత్యకు పాల్పడిన వ్యక్తులకను కఠినంగా శిక్షించాలని భూమా డిమాండ్ చేశారు. శిల్పా కుటుంబం వచ్చినప్పటినుండి, వైసిపీ అధికారంలోకి వచ్చాక నంద్యాలలో నేరాలు విపరీతంగా జరుగుతున్నాయని భూమా బ్రహ్మానందరెడ్డి రెడ్డి ఆరోపించారు. విలేకరుల సమావేశంలో కౌన్సిలర్ మహబూబ్ వలి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.